సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ

రాజకీయ దురుద్దేశాలతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- బీఆర్ఎస్ నాయకులు నాగార్జునాచారి, మోసిన్‌అలీ

మిర్యాలగూడ, నవంబర్ 18 : ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవడానికి మిల్లులకు వెళ్తే.. వాటిపై ఐటీ దాడుల వల్ల కొనుగోళ్లు నిలిచి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి ఇబ్బందులు తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు మద్దతు ధర వస్తున్న తరుణంలో ఐటీ దాడుల వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేయడం వల్ల అధిక దిగుబడులు సాధిస్తూ రైతులు సంతోషంగా ఉన్న సమయంలో రాజకీయ దురుద్దేశంతోనే కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఐటీ దాడులు చేయించడం సరికాదన్నారు. రైతులకు సాయం అందించడానికి ప్రతిపక్ష పార్టీలతో పాటు ఐటీ అధికారులు సహకరించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ. మోసిన్‌అలీ, ఏఎంసీ చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, బీఆర్ఎస్ వేములపల్లి మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నాయకులు పోకల రాజు, చిర్ర మల్లయ్యయాదవ్, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షం, మిర్యాల మధుసూదన్, రామకృష్ణ, కరీం, పెండాల్య పద్మ, కోదాటి రమ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మిర్యాలగూడ రూరల్, నవంబర్18 : మండలంలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరాంనగర్ కాలనీకి చెందిన తంతనపల్లి భగవాన్ (62) శుక్రవారం రాత్రి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ దోరేపల్లి నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. భగవాన్ శుక్రవారం సాయంత్రం తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. మోటరు ఆన్ చేసినా కాక పోవడంతో సర్వీస్ వైర్‌ను పరిశీలిస్తున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. రాత్రి అయినప్పటికీ భగవాన్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ వెళ్లగా బోరువద్ద మృతి చెంది ఉన్నాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, RAMAIAH KANAMARLAPUDI, R/o. H.No. 1-112/F/1, Huzurnagar, Suryapet-508 204. Changed My Name RAMA RAO KANAMARLAPUDI. S/o. Kondaiah Kanamarlapudi.
NT-320286

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గొప్ప అవకాశం
గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం ఇంటి వద్ద చేస్తు నెలకు 25,000 వేలు పైన సంపాదన, నిరుద్యోగులు, గృహిణులు, 18+అందరు అర్హులే సంప్ర॥ 8074545356.
NLG-

పాస్‌పోర్ట్ పోయినది
కన్నెబోయిన నాగార్జున s/o కన్నెబోయిన రాజు R/o H No : 4-85 కోటగురుజు బజర్, నకిరేకల్ టౌన్,& మం., నల్లగొండ జిల్లా. నా యొక్క పాస్ పోర్ట్ (No.Z6321581) నేను నల్లగొండ లోని రామగిరి రోడ్ లో ప్రయాణిస్తుండగా పోయినది.దొరికినవారు సంప్ర॥ 9160929596.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | తుంగతుర్తి : 9182777630

బీఆర్ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధి

- డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి
- ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు మద్దతుగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం

దామరచర్ల : వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి

దామరచర్ల, నవంబర్ 18 : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించేందుకు బీఆర్ఎస్ పార్టీని మరో మారు గెలిపించాలని డీసీఎంఎస్ చైర్మన్ డి. నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వీర్లపాలెంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు చేసిన కృషిని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందుతున్న రైతులు, వృద్ధులు, వితంతులు, దివ్యాంగులు, మహిళలు, అన్ని రంగాల వారు సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును మరో మారు ఆశీర్వదించాలని కోరారు. మండలంలో రూ. 30 వేలకోట్లతో యాదాద్రి పవర్‌ప్లాంట్ నిర్మించడం వల్ల మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, మండల యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. ఎత్తిపోతల పథకాలతో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు బీఆర్ఎస్‌ను మరో మారు గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సైదులురెడ్డి, నాయకులు కోట్యానాయక్, పర్యానాయక్, శ్రీనునాయక్, వినోద్‌నాయక్, దత్తూనాయక్ పాల్గొన్నారు.

తోపుచర్లలో ఇంటింటి ప్రచారం

మాడ్గులపల్లి : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని తోపుచర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి ఆయనను మరో మారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ సుభాని, జాని, సలీం, జరీనాబేగం, ఖాసీంబీ, ఖాదర్, హుస్సేన్, అప్జల్ పాల్గొన్నారు.

చింతపల్లిలో ప్రచారం..

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని చింతపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ బాణోతు లలితాసకృనాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు మద్దతుగా గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరింత మందికి అందేందుకు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే బాస్కర్‌రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రకళపార్వతి, శంకర్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి జయ

మిర్యాలగూడ, నవంబర్ 18 : బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి నల్లమోతు జయ శనివారం పట్టణంలోని నాగార్జునకాలనీ, ముత్తిరెడ్డికుంట ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత ఎమ్మెల్యే భాస్కర్‌రావుదే అన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును మరో మారు గెలిపించాలని కోరారు. ఆమె వెంట కౌన్సిలర్ పత్తిపాటి సంజాతానవాబ్, మహిళలు ఉన్నారు.

మిర్యాలగూడ రూరల్ : చింతపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ లలిత

మాడ్గులపల్లి : తోపుచర్లలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌లో చేరికల జోష్

మిర్యాలగూడ, నవంబర్ 18 : పట్టణంలోని 38వ వార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జి పెరుమాళ్ల జోజి ఆధ్వర్యంలో వినోభానగర్, ముత్తిరెడ్డికుంటకు చెందిన 300 మంది కాంగ్రెస్, సీపీఎం కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నల్లమోతు సిద్ధార్థ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో నాగయ్య, మర్రి జోజి, ప్రభాకర్, గోపి, తేజ, రుషి, శాంతికుమార్, రాహుల్, యశ్వంత్, జానకి, భాగ్యమ్మ, భారతమ్మ, జానమ్మ, అచ్చమ్మ, సోములు, కలమ్మతోపాటు కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బల్లెం అయోధ్య, కె.మట్టయ్య, చిన్నప్ప, అశోక్, చంటి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఆ పార్టీ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

- ఎన్నికల పరిశీలకుడు రాములు

చందంపేట, నవంబర్ 18 : నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల పరిశీలకుడు, తాసీల్దార్ రాములు కోరారు. శనివారం మండలంలోని రేకులగడ్డ, యాపలపాయతండా, ఉస్మాన్‌కుంట, యల్మలమంద, నేరుట్లతండా, చౌటుట్లతండాలలో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి వసతి వంటి వసతులపై పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించాలని, దివ్యాంగులు వెళ్లేందుకు వీలుగా ర్యాంపులు ఏర్పాటు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఐ క్రాంతికుమార్, సిబ్బంది ఉన్నారు.